క్లుప్తంగా

మిగిలిన సీట్లను భర్తీ చేయాలి



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీలో పీజీ, ఇంటిగ్రేటెడ్ పీజీ, ఎల్ఎల్‌బీ, బీఈడీ కోర్సులలో మిగిలిపోయిన ఖాళీ సీట్లను స్పాట్ కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేయాలని తెయూ విద్యార్థి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు తర్ల లక్ష్మణ్, రెంజర్ల రాములు డిమాండ్ చేశారు. క్యాంపస్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సమస్యను వర్సిటీ ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి స్పందించి, విద్యార్థులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. నాయకులు అరుణ్, బంతిలాల్, అభిలాష్, సురేష్ పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి



డిచ్‌పల్లి: 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొని, ఓటు హక్కును వినియోగించుకోవాలని డిచ్‌పల్లి తహసీల్దార్ ప్రభాకర్ సూచించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మంగళవారం స్వీప్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆయన విద్యార్థులతో కలిసి 2కే రన్ నిర్వహించారు. అనంతరం మానవహారం నిర్వహించి ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఎన్నికల్లో ఓటు హక్కు ద్వారా సమర్థులైన ప్రజాప్రతినిధులను ఎన్నుకునే అవకాశం ఉంటుందని తహసీల్దార్ తెలిపారు. డిప్యూటీ తహసీల్దార్లు శ్రీకాంత్, అశ్వక్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్, ఏఆర్ ఐ భూపతి ప్రభు, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రుల్లో దోపిడీని అరికట్టాలి



సిరికొండ: కార్పొరేట్, ప్రయివేటు ఆస్పత్రుల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని ప్రగతిశీల మహిళ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు రమ డిమాండ్ చేశారు. మండలంలోని గడ్కోల్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో 'ఫీజుల దోపిడీని అరికట్టాలని' రూపొందించిన వాల్ పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు. నాయకులు అనీస్, పుష్పలత, లావణ్య, గంగామణి, బాలలక్ష్మి, లతిక, లత, లక్ష్మి, సావిత్రి, అక్షయ్, నర్సయ్య, మణిదీప్, హరీష్ పాల్గొన్నారు.

పాల బిల్లులు చెల్లించాలి



ధర్పల్లి: విజయ డెయిరీ అధికారులు వెంటనే పాల బిల్లులు చెల్లించాలని పాడి రైతులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు మంగళవారం మండల కేంద్రంలోని విజయ డెయిరీ శీతల కేంద్రం పాల క్యాన్లతో ఆందోళన చేపట్టారు. ఐదు నెలలు గడుస్తున్న పాల బిల్లు చెల్లించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో తాము పశుపోషణకు, కుటుంబ అవసరాలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని రైతులు డిమాండ్ చేశారు.

సర్వే కోసం టోల్ ఫ్రీ నంబర్

నిజామాబాద్ సిటీ: ప్రభుత్వం నిర్వహించిన సర్వే నగరంలో 95 శాతం పూర్తయినట్లు అధికారులు తెలిపారు. సర్వే కోసం ఎన్యుమరేటర్లు రాకున్నా, ఇంటికి స్టిక్కరింగ్ వేయకున్నా ఆయా ఇళ్లలో తిరిగి సర్వే నిర్వహించనున్నారు. ఇందుకోసం టోల్‌ఫ్రీ నెంబర్ (08462 221001)ను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సర్వే పూర్తికానివారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

మెరుగైన విద్య అందించాలి



నిజామాబాద్‌అర్బన్: విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. నగరంలోని శంకర్ భవన్ పాఠశాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా డీఈవోను పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. డీసీఈబీ సెక్రెటరి సీతయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు రాజ్యాంగం పుస్తకాలు అందజేశారు. హెచ్ఎం వాసుదేవరావు సీతయ్య, ఉపాధ్యాయులు వెనిగళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.





నిజామాబాద్ మున్సిపల్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న అధికారులు.. నగరంలో ప్రతిజ్ఞ చేస్తున్న బీజేపీ నాయకులు

రాజ్యాంగం ఓ పవిత్ర గ్రంథం

సాక్షి నెట్‌వర్క్: మన దేశానికి రాజ్యాంగం ఓ పవిత్రమైన గ్రంథం లాంటిదని పలువురు వక్తలు అన్నారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో మంగళవారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాకేంద్రంతో పాటు ఆయా నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు సిబ్బందితో రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ... 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదం పొందిందని, 1950 జనవరి 26 నుంచి అమలులోకి వచ్చిందని వివరించారు. రాజ్యాంగ నిర్మాణంలో కృషి చేసిన మహనీయుల త్యాగాలను కొనియాడారు. అలాగే ప్రభుత్వ, ప్రయివేటు విద్యా సంస్థల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు అంబేడ్కర్



తెయూలో మాట్లాడుతున్న జిల్లా జడ్జి, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రెటరీ పద్మావతి

చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులకు పలు క్రీడాపోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. తెలంగాణ యూనివర్సిటీ న్యాయ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా జడ్జి, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ పద్మావతి హాజరై ప్రసంగించారు. భారత రాజ్యాంగం గొప్పతనం, ఉచిత న్యాయ చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వ్యాసరచన పోటీలను నిర్వ



పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు

హించి, విజేతలకు బహుమతులు అందజేశారు. జక్రాన్‌పల్లి జెడ్పీహెచ్ఎస్‌లో సోషల్ ల్యాబ్‌ను ఎంఈవో శ్రీనివాస్ ప్రారంభించారు. విద్యార్థులకు మండలస్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో భారతీయ సంవిధాన్ ప్రచారక్‌దళ్ ఆధర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగ పీఠికను చదివి వినిపించారు.







ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న భారతీయ సంవిధాన్ ప్రచారక్‌దళ్ సభ్యులు.. నివాళులు అర్పిస్తున్న ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ నేతలు.. సిరికొండలో..







సారంగాపూర్ జెడ్పీహెచ్ఎస్‌లో.. బోర్గాం(పి) జెడ్పీహెచ్ఎస్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు.. బర్ధిపూర్ గ్రామంలో..

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



కంజర్ గురుకులంలో భోజనాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ అంకిత్



గుండారం ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ అనిరుద్

- అదనపు కలెక్టర్ అంకిత్
- పలు మండలాల్లోని బడులు, హాస్టళ్లను తనిఖీ చేసిన అధికారులు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని, నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ అంకిత్ తెలిపారు. మోపాల్ మండలంలోని కంజర్ గ్రామంలోగల బాలికల గురుకుల పాఠశాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. హాస్టల్ గదులు, కిచెన్ రూమ్, స్టోర్‌లో నిత్యావసర సరుకులు, బియ్యాన్ని పరిశీలించారు. ఒడ్డెరకాలనీ అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం అంకిత్ మాట్లాడుతూ.. భోజనం, శానిటేషన్, వైద్యం విషయంలో ఏమైనా ఫిర్యాదులు వస్తే కఠినచర్యలు ఉంటాయని సిబ్బందిని హెచ్చరించారు. ఎంపీడీవో రాములు నాయక్, తహసీల్దార్ రామేశ్వర్, ఎంఈవో గేమ్‌సింగ్, ప్రిన్సిపాల్ విజయలలిత, ఎంపీవో కిరణ్‌కుమార్, మెడికల్ ఆఫీసర్, సిబ్బంది ఉన్నారు. అలాగే మండలంలోని ముదక్‌పల్లి గిరిజన వసతిగృహం, మోపాల్‌లోని బీసీ బాలుర హాస్టల్‌ను ఎంపీడీవో రాములు నాయక్, మెడికల్ ఆఫీసర్ ప్రత్యూష తనిఖీచేశారు. గుడ్లు, బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలను పరిశీలించారు. అనంతరం ఉన్నతాధికారులకు నివేదికలు అందజేశారు.

నిజామాబాద్ రూరల్: మండలంలోని గుండారం ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలను మంగళవారం తహసీల్దార్ అనిరుద్ తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనంను మెనూ ప్రకారం విద్యార్థులకు అందిస్తున్నారా లేదా అని హెచ్ఎంను అడిగి తెలుసుకున్నారు. పదోతరగతిలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా పాఠ్యాంశాలు బోధించాలన్నారు.



ముదక్‌పల్లి హాస్టల్‌లో గుడ్లను పరిశీలిస్తున్న అధికారులు


సంక్షిప్తం

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



సిరికొండ: మండలంలోని తూంపల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని బైకన్ జస్విత జాతీయస్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు పీడీ నాగేష్ తెలిపారు. విద్యార్థిని ఎంపికపై మంగళవారం ఎంఈవో రాములు, హాకీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు విశాఖ గంగారెడ్డి, కార్యదర్శి రమణ, ఉపాధ్యాయులు, వీడీసీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

శ్రీకాళహస్తిలో జిల్లా విద్యార్థుల నృత్యప్రదర్శన



నిజామాబాద్ రూరల్: నగరానికి చెందిన సిద్ధార్థ కళాక్షేత్ర విద్యార్థులు మంగళవారం తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పేరిణి నాట్య ప్రదర్శన నిర్వహించారు. జిల్లాకు చెందిన విద్యార్థినులు పేరిణి నృత్యాన్ని లయబద్ధంగా చేయడంతోపాటు పాటకు అనుకూలంగా నృత్యాలు చేస్తు ఆహుతులను ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థినులకు నిర్వాహకులు ప్రశంసాపత్రాలు అందజేశారు.

విద్యార్థినికి ఎమ్మెల్యే అభినందన



నిజామాబాద్‌నాగారం: నగరంలోని బ్లూమింగ్ బడ్స్ పాఠశాల విద్యార్థిని జాతీయస్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్‌కు ఎంపికయ్యింది. ఈసందర్భంగా విద్యార్థినిని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి మంగళవారం అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ ప్రసన్నకుమారి తదితరులు ఉన్నారు.

ఎస్ఎఫ్‌యూఐ జాతీయ అధ్యక్షుడికి ఘన స్వాగతం



నిజామాబాద్‌అర్బన్: తెలంగాణకు విచ్చేసిన ఎన్ఎస్‌యూఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరికి మంగళవారం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటస్వామి, జిల్లా అధ్యక్షుడు వేణురాజ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రాహుల్ యాదవ్ ఘన స్వాగతం పలికారు. రాష్ట్రంలో జరగనున్న సంవిధాన్ దివస్ సభకు ఆయన వచ్చినట్లు వేణు తెలిపారు. పోల్కం శివ, అరవింద్, గంగ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఆలోచించి ఓటు వేయండి

నిజామాబాద్‌అర్బన్: ఉమ్మడి జిల్లాలో పట్టభద్రులు ఒక్కసారి ఆలోచించి ఓటు వేయాలని మైత్రి సదస్సు చైర్మన్ సత్యగౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిరుపేద స్థాయి నుంచి వచ్చి డీఎస్పీగా పనిచేసిన మధనం గంగాధర్‌కు ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఓటు వేసి గెలిపించాలన్నారు. ఆయన ఎమ్మెల్సీగా ఎన్నికైతే ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు.

బీజేపీలో పలువురి చేరిక

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్‌కు చెందిన పద్మశాలి సంఘం సభ్యులు మంగళవారం బీజేపీలో చేరారు. అంకాపూర్ గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి వారికి బీజేపీ కండువాలు వేసి, పార్టీలోకి ఆహ్వానించారు. నాయ కులు మ్యాక మోహన్‌దాస్, వివేక్, నూకల నారాయణ, బండి అనంత రావు, రుద్ర రాజేశ్వర్, గణపతి, శ్రీనివాస్, నాగేశ్వర్, విఠల్, లింగోజి, గణేష్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు అభినందన



సిరికొండ: మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి మేజర్ లీగ్ బేస్‌బాల్ శిక్షణ శిబిరానికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నర్సయ్య తెలిపారు. ఈసందర్భంగా మంగళవారం సదరు విద్యార్థులు శ్రీకాంత్, స్నేహిత్, అజయ్‌లను ఆయన అభినందించారు. ఉపాధ్యాయులు గంగారెడ్డి, అనిల్, సంతోష్, విద్యార్థుల తల్లిదండ్రులు భూషణ్, శ్రీనివాస్, మాన్‌సింగ్ పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి



నిజామాబాద్ సిటీ: కేంద్ర ప్రభుత్వం డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి ప్రజల నడ్డివిరిచిందని, వెంటనే వాటి ధరలను తగ్గించాలని వామపక్ష జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు నగరంలో మంగళవారం కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ సీఐటీయూ, ఏఐపీకేఎంఎస్, ఏఐటీయూసీ, ఏఐకేఎంఎస్, ఐఎఫ్‌టీయూ నాయకుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాయకులు నూర్జహాన్, రామకృష్ణ, ఓమయ్య, వేల్పూరు భూమయ్య, వరదయ్య మాట్లాడుతూ.. కార్పొరేట్ అనుకూల కేంద్ర ప్రభుత్వం ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక పరిపాలన సాగిస్తున్నదని మండిపడ్డారు. రమేష్‌బాబు, కంజర భూమన్న, వనమాల కృష్ణ, ఆకుల పాపయ్య, శంకర్‌గౌడ్, నర్సింహారావు, దేవారాం, ముత్తన్న, దాసు, శివకుమార్, గంగాధర్, మల్లేష్, రాజేశ్వర్, కిషన్, సుజాత, కటారి రాములు, స్వర్ణ, సుకన్య, పసియొద్దీన్, బుచ్చన్న, భూమేష్, అజయ్, సాయ గౌడ్, రాజే శ్వర్, అశోక్‌లు పాల్గొన్నారు.

త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల పథకం



తొర్లికొండలో వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి



రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అధికారులు, రైతులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

జక్రాన్‌పల్లి: ఇచ్చిన మాటకు కట్టుబడి త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకం ప్రారంభిస్తామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి స్పష్టం చేశారు. ప్రజాపాలన- ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం మండలంలోని తొర్లికొండలో వంతెన నిర్మాణం, బ్రాహ్మణ్‌పల్లి, పుప్పాలపల్లిలలో బీటీ రోడ్లు సహా పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మవద్దని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రజలకు మంచి చేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. అనంతరం పుప్పాలపల్లిలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్‌నాయక్, మాజీ చైర్మన్ మునిపల్లి సాయరెడ్డి, డీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్, మాజీ ఎంపీపీలు అనంత్‌రెడ్డి, అప్పాల రాజన్న, పార్టీ మండల అధ్యక్షులు చిన్నారెడ్డి, అమృతపూర్ గంగాధర్, నాయకులు రమణారెడ్డి, వసంత్‌రెడ్డి, నర్సారెడ్డి, వినోద్, శ్రీనివాస్‌గౌడ్, అభిలాష్, లక్ష్మణ్, అక్బర్, వసంత్‌రావు, నిట్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్యాకేజీ–22 పనులకు సహకరించాలి..

మోపాల్(నిజామాబాద్‌రూరల్): కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్యాకేజీ–22 పనులకు మంచిప్ప, అమ్రాబాద్ గ్రామాల రైతులు భూములు ఇచ్చి సహకరించాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పేర్కొన్నారు. నగరశివారులోని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన కామారెడ్డి జిల్లా ఇరిగేషన్, ప్యాకేజీ–22 అధికారులు, అమ్రాబాద్ రైతులు, మంచిప్ప ముంపు నిర్వాసితుల కమిటీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా భూపతిరెడ్డి మాట్లాడుతూ.. ప్యాకేజీ 22 ద్వారా కామారెడ్డి జిల్లాకు తాగు, సాగునీరు సరఫరా అవుతుందని తెలిపారు. సుమారు 90 ఎకరాల వరకు భూమి అవసరమవుతుందని ఇరిగేషన్, ప్రాజెక్ట్ అధికారులు పేర్కొంటున్నారని, దీనిపై మరోసారి సర్వే చేయిస్తామన్నారు. భూమికి బదులు భూమి, మార్కెట్ విలువను ఇప్పించేలా చర్యలు చేపట్టాలని రైతులు, నిర్వాసితులు ఎమ్మెల్యేను కోరగా, సానుకూలంగా స్పందించారు. నిజామాబాద్ ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మాజీ ఎంపీపీ కెతావత్ యాదగిరి, ముంపు ప్రతినిధులు, అమ్రాబాద్ గ్రామస్తులు ఈశ్వర్ నాయక్, తూర్పు రాజేష్, ముత్యంరెడ్డి, డాన్ శ్రీను, భాస్కర్, దేవిదాస్, రైతులు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

రుద్రూర్/పోతంగల్/వర్ని: రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆయన రుద్రూర్ మండలం లక్ష్మీపూర్ క్యాంపు నుంచి అక్బర్‌నగర్ వరకు, పోతంగల్ మండలం టాక్లీ నుంచి సాలంపాడ్ వరకు వేసే రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. వర్ని మండలం ఏడిప్పల్ తండాలో సీసీ రోడ్డు పనులకు శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా పోచారం మాట్లాడుతూ.. బాన్సువాడ నియోజకవర్గంలో లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించారని, వీటికి బోనస్ రూ. 50కోట్లు వస్తాయని వెల్లడించారు. బాన్సువాడ నియోజకవర్గంలో రోడ్ల బాగుకు ప్రభుత్వం రూ. 15కోట్లు మంజూరు చేయగా, రెండు చోట్ల మెటల్ రోడ్లకు రూ. రెండున్నర కోట్ల నిధులు కేటాయించినట్టు వివరించారు. సొంత స్థలం ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి రూ.5లక్షలు ఇస్తుందన్నారు. జాకోరచందూర్, చింతకుంట లిఫ్ట్ ఇరిగేషన్ ల పనులు వచ్చే ఖరీఫ్ నాటికి పూర్తవుతాయని, లిఫ్ట్ ఇరిగేషన్ల ద్వారా వేయి ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు వెల్లడించారు. సిద్దాపూర్ రిజర్వాయర్ పనులు త్వరలో పూర్తికానున్నాయని రిజర్వాయర్‌లో భూములు కోల్పోతున్న వారికి పరిహారంగా భూములను ఇప్పించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, తహసీల్దార్ గంగాధర్, మల్లయ్య, తారాబాయి, మార్కెట్ కమిటి చైర్మన్లు సురేష్ బాబా, హన్మంతు, ఎంపీడీవోలు సురేష్ బాబు, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు నరోజి గంగారాం, పుప్పాల శంకర్, తోట అరుణ్ కుమార్, పత్తి లక్ష్మణ్, పత్తి రాము, తోట సంగయ్య, రాజిరెడ్డి, వీర్రాజు, గోపాల్, గిరి పాల్గొన్నారు.

29న ఆర్‌బీవీఆర్‌ఆర్ హైస్కూల్ వార్షికోత్సవం

నిజామాబాద్ రూరల్: నగరంలోని రాజ్‌బహదూర్ వెంకటరాంరెడ్డి హైస్కూల్(ఆర్‌బీవీఆర్‌ఆర్) 42వ వార్షికోత్సవం ఈనెల 29న నిర్వహించనున్నట్లు పాఠశాల యజమాన్యం ఒక ప్రకటనలో తెలిపింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి కొమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి హాజరుకానున్నట్లు వారు పేర్కొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,600	వెండి(కిలో)	93,500
22 క్యారెట్స్	72,520	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	32	50	గాజరుగడ్డ	50	70
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	25	40
బీరకాయ	30	50	దోసకాయ	30	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	50	80	గోబిగడ్డ	30	60
కాకరకాయ	40	80	గోబిపువ్వు	50	90
వంకాయ	40	60	బీట్‌రూట్	50	90
పాలకూర	30	50	కరివేపాకు	50	70
మెంతికూర	50	70	చామగడ్డ	40	70
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	80	చిక్కుడుకాయ	30	50
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మెకానిక్ రాకీ (తెలుగు)-10.30 10.20, దేవకినందన వాసుదేవ(తెలుగు)-1.30 7.30, లక్కీ భాస్కర్(తెలుగు)-4.30
స్క్రీన్-3	అమరన్ (తెలుగు) - 10.20, 7.30, 10.30, జిబ్రా (తెలుగు) - 1.30, మెకానిక్ రాకీ (తెలుగు) - 4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	అమరన్ (తెలుగు) - 12.00, 3.30, 7.00, 10.30
స్క్రీన్-2	మెకానిక్ రాకీ (తెలుగు) - 11.45, 3.00, 6.15, 9.30
స్క్రీన్-3	మందిర (తెలుగు) - 10.45, కనక మహాలక్ష్మి (తెలుగు) - 1.30, క (తెలుగు) - 4.00, జిబ్రా(తెలుగు)-7.15 10.40
స్క్రీన్-4	లక్కీ భాస్కర్ (తెలుగు) - 1.00, 7.05, దేవకి నందన వాసుదేవ (తెలుగు) - 4.15, 10.20
లలితామహల్	దేవకి నందన వాసుదేవ (తెలుగు)
దేవి	మెకానిక్ రాకీ (తెలుగు)
నటరాజ్	అమరన్ (తెలుగు)
విజయ్	కంగువ 3డీ (తెలుగు)